ఏం పని.. ఎంత జీతం?

భూ..హారతి!



వీఆర్వో వ్యవస్థ ఏర్పాటులో ప్రభుత్వం ఆగమాగం

పాత వీఆర్వోలు, వీఆర్ఏలకు ప్రభుత్వం పిలుపు • సర్వీస్ రూల్స్ వెల్లడించని రెవెన్యూ శాఖ

సర్వీస్ రెగ్యులరైజేషన్‌పై సర్కార్ మౌనం • సర్వేయర్లుగా నియామకంపైనా అస్పష్టత

విద్యార్హతలపై వివాదం చెలరేగే అవకాశం • ముందుచూపు లేని రేవంత్ సర్కార్

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): సాధారణంగా ఏ ఉద్యోగిని అయినా నియమించుకునే ముందు ఏం పనిచేయాలో.. ఎంత జీతం వస్తుందో.. ప్రమోషన్ ఎలా వస్తుందో వివరంగా చెప్తుంటారు. ఇక ప్రభుత్వ ఉద్యోగమైతే పేస్కేల్ నుంచి రిటైర్మెంట్ వరకు ప్రతి అంశాన్ని పక్కాగా వివరాలు వెల్లడిస్తుంది. కానీ, నూతనంగా తీసుకొచ్చే వీఆర్వో వ్యవస్థపై ప్రభుత్వం కనీస నిబంధనలే పాటించడం లేదు. భూ భారతి బిల్లు ద్వారా తిరిగి తీసుకొచ్చే నూతన వీఆర్వోల విధివిధానాలపై స్పష్టత ఇవ్వడమే లేదు. పాత వీఆర్వోలు, వీఆర్ఏలను కొత్తగా వీఆర్వోలుగా నియమిస్తున్నట్టు సర్కారు చెప్తున్నా.. ప్రక్రియ మొత్తం గందరగోళంగా ఉన్నది. సర్వేయర్ల నియామకానిదీ ఇదే పరిస్థితి. సాంకేతికంగా ఉన్న అడ్డంకులను పట్టించుకోకుండా ఉద్యోగుల జీవితాలతో ఆడుకునే ప్రయత్నం చేస్తున్నది. మరోవైపు విద్యార్హతలతో సంబంధం లేకుండా నియామకాలు జరుపుతూ నిరుద్యోగులకు సైతం అన్యాయం చేస్తున్నది. గతంలో పనిచేసిన వారిలో ఎవరెవరు మళ్లీ గ్రామ రెవెన్యూ అధికారులుగా పని చేయడానికి, సర్వేయర్లుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారో తెలపాలంటూ ఇటీవల సీసీఎల్ఏ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ప్రక్రియను ఈ నెల 28లోగా ముగించాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఉద్యోగుల్లో తలెత్తుతున్న అనుమానాలను నివృత్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఉన్నతాధికారులను అడిగితే మూడు నెలల్లో నియమ నిబంధనలు రూపొందిస్తారని, ఆ తర్వాతే 'ఏ పని, ఎంత జీతం?' వంటి వివరాలన్నీ తెలుస్తాయని సమాధానం ఇస్తున్నట్టు ఉద్యోగులు వాపోతున్నారు.

ఉద్యోగుల సందేహాలు

1) ఏం పని చేయాలి?

గతంలో ఉన్న వీఆర్వోలకు భూ రికార్డుల నిర్వహణతోపాటు అనేక విధులు ఉండేవి. వారికి ప్రత్యేకంగా జాబ్‌చార్టు ఉండేది. కానీ నూతన వీఆర్వో వ్యవస్థకు ఇప్పటివరకు జాబ్ చార్ట్‌నే నిర్ణయించలేదు. భూరికార్డులను నిర్వహిస్తారని, ఏటా జమాబందీ చేయాల్సి ఉంటుందని మాత్రమే చెప్పారు. మరి గతంలో ఉన్న మిగతా విధులు ఉన్నట్టా? లేనట్టా? అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. దీంతో ఏం పనిచేయాలో? కొత్త ఉద్యోగంలో పని భారం ఎలా ఉంటుందో తెలియక పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలు గందరగోళానికి గురవుతున్నారు.

2) ఏ స్థాయి ఉద్యోగం?

గ్రామ రెవెన్యూ అధికారుల పోస్టులను ప్రభుత్వం ఇంకా మంజూరు చేయనేలేదు. ఈ పోస్టులను సృష్టించాలంటే రెవెన్యూ శాఖ నుంచి ప్రతిపాదనలు మొదలు అనేక ప్రక్రియలు ఉంటాయి. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం బిల్లులో ప్రస్తావన తప్ప సాంకేతికంగా పోస్టుల మంజూరుపై కసరత్తు చేయలేదు. దీంతో కొత్తగా వచ్చే వీఆర్వోలది ఏ క్యాడర్ ఉద్యోగమో తెలియని పరిస్థితి. గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసిన వారిని ఇతర శాఖల్లోకి బదిలీ చేసినప్పుడు ఇంటర్, డిగ్రీ అర్హత ఉన్నవారిని జూనియర్ అసిస్టెంట్లుగా, పదో తరగతి, ఆలోపు అర్హత ఉన్నవారిని ఆఫీస్ సబార్డినేట్లుగా నియమించారు. కొత్తగా వచ్చే వీఆర్వో పోస్టులు జూనియర్ అసిస్టెంట్ స్థాయి అని రెవెన్యూ ఉద్యోగుల్లో ప్రచారం అవుతున్నా ప్రభుత్వం మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు.

3) నిర్ణీత అర్హత అంటే ఏమిటి?

సీసీఎల్ఏ ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల్లో పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏల్లో 'నిర్ణీత అర్హత' ఉన్నవారి నుంచి విల్లింగ్ తీసుకోవాలని ఆదేశించారు. కానీ ఆ అర్హత ఏమిటన్నది స్పష్టత లేదు. పాత సిబ్బందిలో ప్రాథమిక విద్యాభ్యాసం మొదలు పీజీ వరకు విద్యాభ్యాసం కలిగిన వారు ఉన్నారు. మరి కొత్త వీఆర్వో పోస్టులకు కనీస అర్హత ఏమిటో నిర్ణయించకుండా విల్లింగ్ లెటర్ ఎందుకు తీసుకుంటున్నట్టు? అని ప్రశ్నిస్తున్నారు.

4) సర్వీస్ కొనసాగుతుందా?

వీఆర్వోలు దాదాపు రెండున్నరేండ్లుగా వివిధ శాఖల్లో పనిచేస్తున్నారు. వీఆర్ఏలను సైతం కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ గతేడాది సర్దుబాటు చేసింది. వారు దాదాపు ఏడాదిన్నరగా వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. కొత్తగా వచ్చే వీఆర్వో వ్యవస్థలో చేరితే ఈ సర్వీస్ ఉంటుందా? మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తుందా? అనే సందేహాలు ఉద్యోగుల్లో ఉన్నాయి. కానీ ఇప్పటివరకు దీనిపై ప్రభుత్వానికే స్పష్టత లేదు. పాత సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకుంటేనే సీనియారిటీ కొనసాగుతుందని, భవిష్యత్తులో తమకు అవకాశాలు వస్తాయని ఉద్యోగులు చెప్తున్నారు.

5) పాత సర్వీస్ సంగతి?

గతంలో తాము దశాబ్దాలపాటు వీఆర్వోలుగా పనిచేశామని, ఇప్పుడు మళ్లీ వీఆర్వో వ్యవస్థను తెస్తున్న నేపథ్యంలో పాత సర్వీస్‌ను కొనసాగించాలని కొందరు పూర్వ వీఆర్వోలు డిమాండ్ చేస్తున్నారు. రెండున్నరేండ్ల క్రితం జరిగిన సర్దుబాటు తర్వాత కాలాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటే తాము అన్యాయం అవుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

6) డిప్యూటేషనా? శాశ్వత నియామకమా?

పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏల్లో ఇంటర్, డిగ్రీలో గణితం చదివిన వారిని సర్వేయర్లుగా నియమిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. శాశ్వత నియామకమా? లేదా వీఆర్వోలుగా తీసుకొని డిప్యూటేషన్ ఇస్తారా? అన్నదానిపై స్పష్టత లేదు. వాస్తవానికి సర్వేయర్ల పోస్టులకు సాంకేతికంగా ఈ విద్యార్హత సరిపోదు. కాబట్టి భవిష్యత్తులో ఎదురయ్యే న్యాయ సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నిస్తున్నారు.

సర్కారు మొండి పట్టుదల

మొత్తంగా భూ భారతి బిల్లుతో తీసుకొచ్చే కొత్త వీఆర్వో వ్యవస్థ అటు ప్రజల్లోనే కాకుండా, ఇటు పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏల్లోనూ అనేక అనుమానాలను కలిగిస్తున్నది. వీటిపై అటు ప్రభుత్వం నుంచి గానీ, ఇటు రెవెన్యూ శాఖ నుంచి స్పష్టత ఇవ్వడం లేదు. కేవలం కేసీఆర్ ప్రభుత్వం రద్దుచేసింది కాబట్టి తాము ఏర్పాటుచేయాలనే మొండి పట్టుదల తప్ప ప్రభుత్వం వద్ద స్పష్టమైన ప్రణాళిక లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

నిరుద్యోగులకు అన్యాయం

పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలను సర్వేయర్లుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇంటర్, డిగ్రీలో గణితం చదివిన వారిని సర్వేయర్లుగా నియమిస్తున్నట్టు తెలిపింది. అర్హత ఉన్నవారి నుంచి ఆప్షన్లు స్వీకరిస్తున్నది. ఈ విద్యార్హతలపై నిరుద్యోగులు మండిపడుతున్నారు. ప్రభుత్వం తమకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్హతలతో సంబంధం లేకుండా ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. 2017 జూన్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి సర్వే సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో 273 డిప్యూటీ సర్వేయర్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. దీని ప్రకారం డ్రాఫ్ట్‌మెన్ (సివిల్), ఐటీఐ సివిల్ డ్రాఫ్ట్‌మెన్ , ఇంటర్ వొకేషనల్‌లో కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, సివిల్ ఇంజినీరింగ్‌లో బీటెక్, ఎంటెక్, ఎంఈ చేసినవారు అర్హులని పేర్కొన్నది. కానీ ప్రభుత్వం ప్రస్తుతం సర్వేయర్ పోస్టులకు మ్యాథ్స్ చదివిన వారిని ఎంపిక చేస్తుండటం చట్ట విరుద్ధమని స్పష్టంచేస్తున్నారు. పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏల్లో నిర్ణీత అర్హతలు ఉన్నవారిని తీసుకుంటే తమకు అభ్యంతరం లేదని అంటున్నారు. మిగతా పోస్టులను టీజీపీఎస్సీ ద్వారానే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నిరుద్యోగులకు 'సర్వే' శాపం

సర్వేయర్లుగా పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలు

అర్హత లేకున్నా నియామకానికి మొండిపట్టు • లక్షలమంది నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం

ప్రభుత్వ నిర్ణయంపై సర్వేయర్ల ఆగ్రహం • అనర్హులతో భూసమస్యలు పెరుగుతాయని వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వం సరిదిద్దాలి. కానీ.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం లక్షల మంది నిరుద్యోగులకు స్వయంగా అన్యాయం చేస్తున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూశాఖ తీసుకున్న ఓ నిర్ణయంపై ఐటీఐ, బీటెక్, ఎంటెక్ వంటి ఉన్నత చదువులు అభ్యసించిన వాళ్లు కూడా ఆవేదన చెందుతున్నారు. ఉద్యోగుల మధ్యనే ప్రభుత్వం కొత్త పంచాయితీ పెట్టిందని మండిపడుతున్నారు. భూభారతి బిల్లు అమలు కోసం జరుగుతున్న సన్నాహాల్లో భాగంగా 1000 మంది సర్వేయర్లను నియమించాలని రెవెన్యూశాఖ భావిస్తున్నది. ఇందుకు పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏల్లో ఇంటర్ చదివినవారి నుంచి 'విల్లింగ్' లెటర్లు తీసుకుంటున్నది. ఇంటర్‌లో మ్యాథ్స్ చదివితే చాలు అర్హులు అని స్పష్టంచేసింది. ఈ నియామకాలను నిరుద్యోగులు, ప్రభుత్వ సర్వేయర్లు వ్యతిరేకిస్తున్నారు.

మా పొట్ట కొడుతున్నారు

ప్రభుత్వ నిర్ణయంతో లక్షలమంది నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు. విద్యార్హతలతో సంబంధం లేకుండా నియమిస్తే తమకు అన్యాయం జరుగుతున్నదని వాపోతున్నారు. సర్వేయర్ పోస్టుకు సాంకేతిక కోర్సులు చేసిన వారు మాత్రమే అర్హులని చెప్తున్నారు. సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగం 2017 జూన్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 273 డిప్యూటీ సర్వేయర్ల పోస్టులకు నోటిఫికేషన్ జారీచేసింది. డిప్యూటీ సర్వేయర్ పోస్టులకు డ్రాఫ్ట్‌మెన్(సివిల్), ఐటీఐ సివిల్ డ్రాఫ్ట్‌మెన్, ఇంటర్ వొకేషనల్‌లో కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, సివిల్ ఇంజినీరింగ్‌లో బీటెక్, ఎంటెక్, ఎంఈ చేసినవారు మాత్రమే అర్హులు అని నోటిఫికేషన్‌లో పేర్కొంది. కానీ ప్రభుత్వం ప్రస్తుతం సర్వేయర్ల పోస్టులకు ఇంటర్‌లో గణితం ఏకైక అర్హతతో ఎంపిక చేయడం నిబంధనలకు విరుద్ధమని నిరుద్యోగులు చెప్తున్నారు. ఈ పోస్టుల కోసం ఏండ్లుగా సన్నద్ధమవుతున్న వాళ్లకు ప్రభుత్వ నిర్ణయంతో అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

భూ సమస్యలు పెరిగే అవకాశం!

పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలను సర్వేయర్లుగా నియమించడాన్ని ప్రస్తుత సర్వేయర్లు కూడా వ్యతిరేకిస్తున్నారు. సర్వే అంటే సాంకేతిక పరిజ్ఞానంతో ముడిపడి ఉంటుందని చెప్తున్నారు. కేవలం గణితం చదివినవారిని తీసుకొస్తే ఎలాంటి ఫలితం ఉండదని స్పష్టంచేస్తున్నారు. తమకు సర్వే పద్ధతులు, ఆధునిక టెక్నాలజీని వినియోగించే సామర్థ్యం ఉన్నదని, శిక్షణ లేని వారిని నియమిస్తే కొలతల్లో లోపాలతో తప్పుడు రికార్డులు నమోదవుతాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల్లో ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు.

> ఏడాది క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం డిప్యూటీ సర్వేయర్ పోస్టుల భర్తీకి సిద్ధమైంది. ఖాళీల వివరాలు సేకరించింది. నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తున్న సమయంలో ఎన్నికలు వచ్చాయి. కానీ కాంగ్రెస్ ఏడాది పాలనలో నోటిఫికేషన్ విడుదల కాలేదు. నోటిఫికేషన్ కోసం లక్షల మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులను నియమించుకుంటూ తమకు అన్యాయం చేస్తున్నదని మండిపడుతున్నారు.

లోకం పోకడ



సార్ అమ్మగారు నన్ను మార్కెట్ నుంచి కోడి గుడ్లు తెమ్మన్నారు.. నన్నే తెమ్మంటారా? మీరు జాగ్రత్తగా క్యాచ్ చేసి పట్టుకొచ్చేస్తారా?

మానవీయ దార్శనికుడు మన్మోహన్‌సింగ్

రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోశ్‌కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): మాజీ ప్రధాని దివంగత డాక్టర్ మన్మోహన్‌సింగ్ మానవీయ దార్శనికుడు అని, ఆయన నాయకత్వం నిరంతరం స్ఫూర్తిని ఇస్తుందని రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోశ్‌కుమార్ కొనియాడారు. మన్మోహన్‌సింగ్ వంటి మహనీయుడు ఉన్న సభలో తాను సహ సభ్యుడిగా ఉండటం మరచిపోలేని అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఆర్థికంగా అతలాకుతలమౌతున్న సందర్భంలో మనదేశం ప్రత్యేకతను చాటుకొని నిలదొక్కుకోవడానికి మన్మోహన్‌సింగ్ తీసుకున్న ఆర్థిక నిర్ణయాలు దోహదం చేశాయని తెలిపారు. పరిపాలనాదక్షత, మితభాషిత్వం, నిపుణత వంటి అనేక అంశాల్లో మన్మోహన్‌సింగ్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. దేశం పట్ల అచంచలమైన నిబద్ధత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల అవ్యాజ్యమైన చిత్తశుద్ధిని ఆయన కనబర్చారని తెలిపారు.

రైతు నెత్తిన ఉపగ్రహపాటు

మొదటిపేజీ తరువాయి...

సూచించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. సాగులో ఉన్న భూమికి మాత్రమే పెట్టుబడి సాయం అందించాలనేదే తమ ముఖ్య ఉద్దేశమని తేల్చి చెప్పారు. ఇందుకోసం సాగు చేసిన భూముల వివరాలను ఎప్పటికప్పుడు ఏఈవోల ద్వారా రైతుల వారీగా నమోదు చేస్తామని వెల్లడించారు. దీనితోపాటు పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డాటా సహాయంతో గ్రామాల వారీగా, సర్వే నంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగుకు అనువుగాని విస్తీర్ణంతోపాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైంది? తదితర వివరాలను నమోదు చేయనున్నట్టు తెలిపారు. ఈ సర్వే వివరాలను రైతుభరోసాతోపాటు భవిష్యత్‌లో చేపట్టనున్న పంటల భీమా పథకం అమలుకు వినియోగిస్తామని స్పష్టంచేశారు. అదే విధంగా పంటల ఆరోగ్యస్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభంలోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడం తదితర అవసరాలకు వినియోగించుకుంటామని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదని రైతు ఆత్మహత్య

బ్యాంక్‌లో 2.5 లక్షల రుణం తీసుకున్న రాజేందర్

4వ జాబితాలో పేరు లేకపోవడంతో మనస్తాపం

గుడిహత్నూర్, డిసెంబర్ 28: రుణమాఫీ కాలేదని పురుగులమందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం టాకిగూడలో జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వాగుమూడే రాజేందర్ (53) గుడిహత్నూర్‌లోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో రూ.2.50 లక్షల పంట రుణం తీసుకున్నాడు. ఇటీవల ప్రభుత్వం చేసిన నాలుగో విడుత రుణమాఫీ జాబితాలో రాజేందర్ పేరు రాలేదు. దీంతో అప్పు ఎలా తీర్చాలన్న బెంగతో మనస్తాపానికిగురై గురువారం సాయంత్రం ఇంట్లో పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందడంతో టాకిగూడలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

కాంగ్రెస్ నేతల ఇసుక అక్రమ రవాణా

జేసీబీని సీజ్ చేసిన తహసీల్దార్

తాడ్వాయి, డిసెంబర్ 28 : ప్రభుత్వ కట్టడాల పేరుతో అధికార పార్టీ నాయకులు ఇసుక అక్రమ రవాణాకు తెరలేపుతున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని జంపన్నవాగు నుంచి అక్రమంగా తరలించిన ఇసుక డంప్‌ను, లోడింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్న జేసీబీని తహసీల్దార్ గిరిబాబు సీజ్ చేశారు. ఇసుకను ఎందుకు తరలిస్తున్నారని అక్కడే ఉన్న జేసీబీ యజమాని సాగర్‌ను ప్రశ్నించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఆదేశాల మేరకు డంప్ చేసినట్టు తెలిపారు. ఇసుకను తరలించేందుకు అనుమతి లేదని వాహనాన్ని సీజ్ చేయాలని సిబ్బందికి తహసీల్దార్ సూచించారు.

జేసీబీ యజమానితో మాట్లాడుతున్న తహసీల్దార్

ఏసీబీ వలలో నాయబ్ తహసీల్దార్

నాలా మార్పిడి కోసం లంచం డిమాండ్

శంకరపట్నం, డిసెంబర్ 28: నాలా మార్పిడి కోసం ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల నాయబ్ తహసీల్దార్ ఇంద్రాల మల్లేశం శనివారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఎరడపల్లికి చెందిన కలకుంట్ల నవీన్‌రావు నాలా కన్వర్షన్ కోసం ఈ నెల 10న రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. పని కావాలంటే రూ.10 వేల ఖర్చు అవుతుందని నాయబ్ తహసీల్దార్ లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు బాధితుడు శనివారం కార్యాలయంలో మల్లేశంకు రూ.6 వేలు అందజేస్తుండగా అక్కడే మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

ఏసీబీకి చిక్కిన సర్వేయర్

రూ.50 వేలు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

దమ్మపేట రూరల్, డిసెంబర్ 28 : ఓ సర్వేయర్ భూమిని సర్వే చేసిన రిపోర్టు ఇచ్చేందుకు రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.ఏసీబీ డీఎస్పీ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లింగాలపల్లి శివారులో మద్దినేని మమత పట్టాదారు పాస్‌పుస్తకం కోసం రెండు నెలల క్రితం దరఖాస్తు చేసున్నారు. మండల సర్వేయర్ మెరుగు వెంకటరత్నం సర్వే రిపోర్టు కోసం రూ.1.5 లక్షలు లంచం డిమాండ్ చేసి.. రూ.50 వేలకు బేరం కుదుర్చుకున్నాడు. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సర్వేయర్‌కు రూ.50 వేలు ఇచ్చేందుకు శనివారం మమత సోదరుడు వెంకట్ ఫోన్‌చేశాడు. మండలపల్లి శివారు గాంధీనగరం ఇటుక బట్టీవద్ద రూ.50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు సర్వేయర్‌ను పట్టుకున్నారు.

26న మంత్రి తనిఖీ, 28న ఏసీబీ దాడి

దమ్మపేట తహసీల్ కార్యాలయాన్ని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 26న ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ క్రమంలోనే తాజాగా సర్వేయర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడడం జిల్లాలో సంచలనంగా మారింది.

భూములివ్వకుంటే.. గుంజుకుంటం!

మొదటిపేజీ తరువాయి...

పార్టీ లీడర్లు అమాయక దళిత రైతులను బెదిరించారు. అధికారుల సమక్షంలో బెదిరిండంతో ఏం చేయాలో పాలుపోక ఇష్టం లేకున్నా బలవంతంగా సంతకాలు చేశామంటూ మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని వేంపల్లిలో సర్వే నంబర్లు 155, 156, 157, 158, 159, 160లోని అసైన్డ్ భూములు, పోచంపాడు లోని సర్వే నంబర్లు 1, 2, 8, 9, 10లోని సీలింగ్ అసైన్డ్ భూములు మొత్తం కలిపి 276.09 ఎకరాలను ఐటీ, ఇండస్ట్రియల్ పార్క్ కోసం సేకరించాలని టీఐఐసీఎల్ (తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్) ఆదేశించింది. ఈ మేరకు భూ సేకరణ అధికారిగా ఆర్డీవోను మంచిర్యాల కలెక్టర్ నియమించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా, స్థానిక అధికార పార్టీ లీడర్ల రంగ ప్రవేశంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. రైతులను భయభ్రాంతులకు గురిచేసి, బలవంతంగా సంతకాలు తీసుకోవడం వెనుక పెద్ద కుట్రకు కాంగ్రెస్ లీడర్లు ప్లాన్ చేసినట్టు తెలుస్తున్నది.

13.50 లక్షలిచ్చి.. మిగతా కొట్టేసేందుకు ప్లాన్

వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2006లో ఇదే హాజీపూర్ మండలంలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ చేశారు. ఇందులో భూములు, ఇండ్లు కోల్పోయిన వారికి పరిహారం ఇచ్చే క్రమంలో స్థానిక నాయకులు ఇలాగే జోక్యం చేసుకున్నారు. రైతులతో ముందే మాట్లాడుకొని వచ్చే పరిహారంలో 30 శాతానికి చెక్కులు రాయించుకున్నారు. ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో రైతులతో అకౌంట్లు ఓపెన్ చేయించి, పరిహారం పడగానే ముందే రాయించి పెట్టుకున్న చెక్కుల ద్వారా డబ్బులను లీడర్ల అకౌంట్లలోకి మళ్లించుకున్నారు. ఇప్పుడు అదే తరహాలో ఇండస్ట్రియల్ హబ్ పరిహారాన్ని కొట్టేసేందుకు సిద్ధమవుతున్నట్టు స్పష్టమవుతున్నది. కాకపోతే ఈ సారి తక్కువ మొత్తం రైతులకిచ్చి ఎక్కువ మొత్తం కొట్టేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నారని స్థానిక రైతులు చెప్తున్నారు. వాస్తవానికి భూ సేకరణ చట్టం 2013 ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో భూ సేకరణ చేసినప్పుడు సేల్ డీడ్ వ్యాల్యూ (రిజిస్ట్రేషన్ వ్యాల్యూ)ను పరిగణలోకి తీసుకోవాలి. భూమి సేకరించే ప్రాంతం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో గడిచిన మూడేళ్లలో ఎక్కువ రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ఎంత ఉన్నదో అదే ధరను కోల్పోయే భూములకు నిర్ణయించాలి. ఇలా ఎక్కువ ఉన్న ధరకు మూడు రెట్లు కలిపి వచ్చే మొత్తానికి అదనంగా 100 శాతం సొలాటియం ఇవ్వాలి. ఈ లెక్కన ధరణి వెబ్‌సైట్‌లో పోచంపాడు, వేంపల్లిలో ఐటీ హబ్ కోసం తీసుకుంటున్న భూముల విలువ రూ.4.50 లక్షల నుంచి రూ.12.60 లక్షల వరకు చూపిస్తున్నది. నిబంధనల ప్రకారం ఎక్కువ ధర రూ.12.60 చొప్పున ఎకరాకు చెల్లించాలి. ఇలా మార్కెట్ విలువ ఎకరాకు రూ.12.60 లక్షలను మూడు రెట్లు చేస్తే రూ.50.4 లక్షలు అవుతుంది. దానికి సొలాటియం వంద శాతం కలిపితే ఎకరం ధర రూ.కోటి దాటి పోతున్నది. కానీ రైతులకు ఇప్పుడు ఎకరాకు రూ.13.50 లక్షలిచ్చి, ప్రభుత్వం నుంచి వచ్చే మిగిలిన పరిహారాన్ని తమ ఖాతాల్లోకి మళ్లించుకునేందుకు అధికార పార్టీ నాయకులు స్కెచ్ వేశారని స్థానిక రైతులు మండిపడుతున్నారు.

ఫంక్షన్‌హాల్‌లో రహస్య మీటింగ్!

ఈ కుట్ర మొత్తం నియోజకవర్గ ముఖ్యనేత కనుసన్నల్లోనే జరుగుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు కోల్పోతున్న రైతులను ముల్కల్ల, వేంపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్యనేత అనుచరులు మంచిర్యాలలోని ముఖ్య నేత ఇంటికే పిలిపించి బేరమాడినట్టు సమాచారం. ఈ సమావేశంలో 'ఎకరానికి రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షలు ఇస్తం. గవర్నమెంట్ రిజిస్ట్రేషన్ వ్యాల్యూ కూడా మీ దగ్గర అంతే ఉన్నది. అదేదో మేమే ఇస్తం. భూములు ఇచ్చేయాలి' అని ప్రతిపాదనలు పెట్టగా దీనికి కొందరు రైతులు ఒప్పుకోలేదని తెలిసింది. దీంతో ఈ నెల 5న గోదావరి రోడ్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో రైతులతో రహస్యంగా మీటింగ్ ఏర్పాటు చేశారు. రైతులందర్నీ పిలిపించి ఫంక్షన్ హాల్ డోర్లు మూయించి ఆ ఇద్దరు లీడర్లు మాట్లాడారు. 'ఫైనల్‌గా ఎకరాకు రూ.13.50 లక్షలు ఇస్తం. ఎలా చూసినా మీకు అంత కంటే ఎక్కువ ధర రాదు.. మర్యాదగా మా మాట విని భూములిస్తే మీకే మంచిది. లేకపోతే అవి అసైన్డ్ భూములు కాబట్టి వాటిని ఎలాగైనా వెనక్కి తీసుకుంటం' అని బెదిరించారని రైతులు చెప్తున్నారు. 'ఐటీ పార్క్‌లో భూములు కోల్పోయే రైతులకు కుటుంబానికో ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నరు. అంతకంటే ఎక్కువ ఏం ఇచ్చేది లేదని చెప